నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బాహాబాహీకి దిగిన కార్యకర్తలు

## కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

- కూకట్‌పల్లిలో కొట్టుకున్న కార్యకర్తలు
- ఆత్మీయ సమావేశంలో ఫైటింగ్
- తలలు పగిలేలా తన్నుకున్న శ్రేణులు
- అభ్యర్థికి తొలి రోజు నుంచే ఎదురుగాలి
- అంతర్మథనంలో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్

II

ఎన్టీఆర్, లుంబినీ పార్కులు

9

## నేడు మూసివేత



బోరబండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

- హ్యాట్రిక్ సర్కారే లక్ష్యం
- ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపైనే విశ్వాసం
- నాడు ప్రత్యర్థులు.. నేడు కలిసే ప్రచారం
- ఉప్పల్ గులాబీ గుబాళింపు ఖాయం
- బండారుకు మద్దతు పలికిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

I

# కలిసికట్టుగా..

### జూబ్లీహిల్స్‌లో ఒకే కారులో విష్ణు, మాగంటి

**సీఎం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసం..** రాజకీయ ప్రత్యర్థులను ఏకం చేస్తున్నది. విపక్ష పార్టీల్లో ఒకే పార్టీలో ఉన్న నాయకులు గ్రూప్ రాజకీయాలు చేస్తుండగా, కారు పార్టీలో అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. ప్రత్యర్థులుగా గత ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులు నేడు ఒకే కారులో కనిపిస్తున్నారు. హ్యాట్రిక్ సర్కారే లక్ష్యంగా ఎన్నికల ప్రచార పర్వంలో బిజీ బిజీ అయ్యారు. కారు గుర్తుకు ఓటేయాలని కలిసికట్టుగా ప్రచారం చేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనిపించిన దృశ్యం. మాజీ ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్యే మాగంటి సోమవారం కలిసి బోరబండలో ప్రచారంలో పాల్గొన్నారు. ఇకపోతే ఉప్పల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి మద్దతు పలికారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తానని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సోమవారం తన నివాసంలో ప్రకటించారు.



హబ్సిగూడలోని తన నివాసంలో సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. చిత్రంలో పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు



# డిగ్నిటీ డబుల్

### పేదల ఆత్మగౌరవం పెంచిన సర్కారు

- మహానగరంలో సొంతింటి కల సాకారం
- ఇప్పటి వరకు 70 వేల డబుల్ ఇండ్ల అందజేత
- పైసా భారం పడకుండా.. పారదర్శకంగా పంపిణీ
- మరో లక్ష గృహాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ హామీ

సెంటర్ స్ప్రెడ్‌లో..


